ANANTAPURBADI.BLOGSPOT.COM

# గణితం

10th Class (T.M) Reading Material

"టాన్ గ్రీ" అనే పదాన్ని మొట్టమొదట ప్రవేశపెట్టిన డెన్మార్క్

గణిత శాస్త్రజ్ఞుడు థామస్ ఫిస్కీ



PHOTOGRAPH OF PORTRAIT OF PROFESSOR T.S. FISKE

Prepared By

**AVULA HARIKRISHNA YADAV**

**M.Sc., B.Ed.**

HARIKRISHNA

# 9.వృతానికి స్పర్శరేఖలు మరియు చేధన రేఖలు

***వృత్తము*** :- ఒక తలంలో స్థిరబిందువు నుండి, స్థిర దూరంలో ఉన్నట్టి బిందువుల సమితిని వృత్తం అంటారు. ఆ స్థిర దూరాన్ని వ్యాసార్ధం అంటారు. ఆ స్థిర బిందువును కేంద్రం అంటారు.

- వృత్తాకారంలో వున్న రేఖ యొక్క పొడవును వృత్త పరిది అంటారు.
- వృత్త పరిధి మీది ఏవేని రెండు బిందువులను కలుపు రేఖాఖండాన్ని ఆ వృత్త జ్యా అంటారు.
- వృత్తం మీది ఏవేని రెండు బిందువులను కలుపుతూ వృత్త కేంద్రం గుండా పోవు రేఖాఖండాన్ని వృత్త వ్యాసం అంటారు.
- వృత్త వ్యాసార్ధాన్ని r చే , వ్యాసాన్ని d చే సూచిస్తారు.
- వృత్తానికి వ్యాసార్ధాలు, వ్యాసాలు , జ్యా లు అనంతం.
- ఒక వృత్త జ్యాలలో కెల్లా అతి పెద్ద జ్యా ను ఆ వృత్త వ్యాసం అంటారు.

***ఒక రేఖ మరియు వృత్తము*** :- ' O ' కేంద్రంగా గల వృత్తము మరియు PQ రేఖను తీసుకొన్న ఈ క్రింది మూడు సందర్భాలను పరిశీలించండి.

***సందర్భము 1*** :- PQ రేఖకు మరియు వృత్తానికి బాహ్యంగా వుంది. ఈ సందర్భంలో PQ ను వృత్తానికి అఖండిత రేఖ అంటారు.




***సందర్భం 2*** :- PQ రేఖ వృత్తాన్ని రెండు బిందువులు A మరియు B వద్ద ఖండించింది. ఈ రెండు బిందువులతో AB జ్యా ఏర్పడింది. ఈ సందర్భంలో PQ రేఖను వృత్తానికి ఖండిత లేక చేధన రేఖ అందురు.



***ఛేధన రేఖ*** :- ఒక రేఖ వృత్తాన్ని రెండు వేర్వేరు బిందువుల వద్ద ఖండిస్తే దానిని వృత్తానికి ఛేధన రేఖ అందురు.

***సందర్భము 3*** :- PQ రేఖకు వృత్తనికి ఒకే ఒక ఉమ్మడి బిందువు ఏర్పడింది. ఈ సందర్భంలో PQ రేఖను వృత్తానికి స్పర్శరేఖ అందురు.




***స్పర్శరేఖ*** :- ఒక రేఖ వృత్తాన్ని కేవలం ఒకే బిందువు వద్ద కలిస్తే ఆ రేఖను వృత్తానికి స్పర్శరేఖ అందురు. స్పర్శరేఖ అను పదము లాటిన్ పదం "టాన్ గ్రీ " నుండి వచ్చింది. దీని అర్థం స్పర్శించడం. ఈ పదాన్ని డెన్మార్క్ గణిత శాస్త్రజ్ఞుడు థామస్ ఫిస్కే 1583 సం. లో ప్రవేశపెట్టాడు.

ఉదా :- 1) మనం సైకిల్ చక్రాలను చూచినపడు అవి భూమిపై ఒకే రేఖ గుండా పోతుంటాయి. ఆ రేఖ చక్రానికి స్పర్శరేఖ అగును. 2) రైలు

## ***వృత్తానికి స్పర్శరేఖలు :-***

- ఛేధన రేఖలోని రెండు బిందువులు మిళితమైనపుడు స్పర్శరేఖ ఏర్పడును. అనగా వృత్త ఛేధనరేఖ యొక్క అవధి స్పర్శరేఖ అగును.
- ఒక వృత్తము పై గల ఏదైనా బిందువు గుండా గీయబడిన స్పర్శరేఖ , ఆ స్పర్శ బిందువు వద్ద వాసార్థానికి లంబముగా వుంటుంది. అదేవిదంగా దీని విపర్యయము అనగా ఒక తలంలో వృత్తంపై వ్యాసార్థం యొక్క చివరి బిందువు గుండా గీయబడిన రేఖ దానికి లంబంగా వున్నచో ఆ రేఖ వృత్తానికి స్పర్శరేఖ అగును.



- వృత్త కేంద్రం నుండి బాహ్యబిందువు గల దూరం d, వృత్త వ్యాసార్థం r అయిన స్పర్శరేఖ పొడవు

  $$AP = \sqrt{d^2 - r^2}$$




- వృత్త అంతరంలో గల ఏ బిందువు నుండైనా వృత్తానికి స్పర్శరేఖలు గీయుట సాధ్యము కాదు.



- వృత్తంపై గల ఏ బిందువు నుండైనా వృత్తానికి ఒకే ఒక స్పర్శరేఖ గీయగలము.



- వృత్తానికి బాహ్యంగా గల ఏ బిందువు నుండైనా వృత్తానికి రెండు స్పర్శరేఖలు మాత్రమే గీయగలము. ఇలా గీయబడిన రెండు స్పర్శరేఖల పొడవులు సమానము.




$$AP = BP$$

HARIKRISHNA

- వృత్తానికి బాహ్య బిందువు నుండి గీయబడిన స్పర్శరేఖల మధ్య ఏర్పడే కోణ సద్విఖండన రేఖపై ఆ వృత్తం యొక్క కేంద్రం వుంటుంది.




- రెండు ఏక కేంద్ర వృత్తాలలో బాహ్య వృత్తము యొక్క జ్యా అంతర వృత్తము యొక్క స్పర్శబిందువు వద్ద సమద్విఖండన అగును.




$AP = BP$

- 'O ' కేంద్రంగా గల వృత్తానికి బాహ్యబిందువు నుండి గీయబడిన స్పర్శరేఖలు AP మరియు AQ అయిన $\angle PAQ = 2\angle OPQ = 2\angle OPQ$






HARIKRISHNA

- ఒక వృత్తము ABCD చతుర్భుజాన్ని P, Q , R , S ల వద్ద తాకిన AB + CD = BC + DA అగును.




## ***వృత్త ఖండ వైశాల్యము :-***

- వృత్తం యొక్క కొంత భాగాన్ని చాపము అంటారు.
- వృత్తంపై గల రెండు బిందువులు రెండు చాపాలను నిర్ధారిస్తాయి. వాటిలో చిన్న దానిని అల్పచాపము అని పెద్ద దానిని అధిక చాపము అంటారు.
- వృత్తం యొక్క అల్ప చాపాన్ని కలిగి వున్న వృత్త ఖండాన్ని అల్పవృత్తఖండము అంటారు.




పై చిత్రంలో షేడ్ చేయబడిన భాగము అల్పవృత్తఖండాన్ని తెలుపును.

- వృత్తం యొక్క అధిక చాపాన్ని కలిగి వున్న వృత్తఖండాన్ని అధికవృత్తఖండము అంటారు.



పై చిత్రంలో షేడ్ చేయబడిన భాగము అధికవృత్తఖండాన్ని తెలుపును.

- వృత్త వ్యాసం ఆ వృత్తాన్ని రెండు అర్ధవృత్తాలుగ విభజించును.




- 


**APB వృత్తఖండ వైశాల్యము = OAPB సెక్టార్ వైశాల్యము - $\Delta OAB$ వైశాల్యము**

**= $\frac{x}{360^\circ}$ X $\pi r^2$ - $\Delta OAB$ వైశాల్యము**

*AVULA HARIKRISHNA YADAV M.Sc., B.Ed. Ph: 9491981366 , 8297474730*

HARIKRISHNA